


సీరియల్ కథ

# వసంతం వచ్చింది!!

★

* రచన : ''శ్రీ కేశీ'' *

'కండక్ట్ ఈజ్ గుడ్'

'మార్క్స్ ఆర్ గుడ్'

'యువర్ ఆల్ సర్టిఫికేట్స్ ఆర్ వెరీ గుడ్, ఓ.కె. యు విల్ జాయిన్ టుమారో ఆన్‌వర్డ్స్ ఇన్ యువర్ డ్యూటీ.'

'థాంక్‌యు సర్' అంటు వసంత్ కృతజ్ఞతలు తెలిపి వెలుపలకి శతకోటి కిరణాలవెలుగును ముఖాన పులుము కొని వచ్చాడు.

వికసించిన మోముతో వస్తున్న స్నేహితున్నిచూపి ఉద్యోగం వచ్చింది కాబోలు అని అనుకొని, 'ఏరా ఏమయింది? ఉద్యోగం ఖాయమేనా? జీతం ఎంత?' అని అడుగుతున్న స్నేహితునితో 'ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం సాలరీ ఆరువందలు తదుపరి పదిహేనువందలువరకు పెరుగుతుంది'అనిఅన్నాడు. మా మానేజర్, రేపే డ్యూటీలో జాయిన్ అవ్వాలి' అంటూ సంతోషంగా ప్రసన్నంగా చూసాడు వసంత్. 'అబ్బా, ఇన్నాళ్ళకు నీశ్రమ ఫలించింది పదరా ఇక' అంటు నడిచారు.

'ఒరేయ్ వసంత్ ఇవ్వాళ్ళ జాగ్రత్తగా రావోయ్, నీ చేతిలో డబ్బు ఉంటుంది, మొదటిజీతం.'

'అవును. ఈనాడే ఫలితం అందబోతుంది. మొదటి జీతం మొట్టమొదట రెండొందలరూపాయలు అమ్మకు పంపాలి. ఎలా ఉందో అమ్మ. తలవెంట్రుకలు తుడుచు కుంటు కిటికిలోనుండి బయటకు చూస్తూ, అంటు మిత్రుడి చెంతకి వచ్చి' అదేంటిరా అలా బాధపడతావు. అమ్మ క్షేమంగా ఉంటుందిలే. భోజనం చేద్దాంపద. ప్రసంగం ముగిస్తూ భోజనానికి కదిలారు.

ఫైల్లోకి చూస్తూ తదేకంగా చూస్తున్నవసంత్‌ని 'సాబ్ తవఖాలేకేలియే బడేసాబ్ బులార్‌తహై' అంటుంటే బంట్రోతు పిలుపువిని, లేచి ఎంతో ఆనందంతోవెళ్ళి డబ్బు లెక్కబెడుతున్నాడు.

* * *

'ప్లీజ్ టికెట్, టికెట్ ప్లీజ్' అని తట్టిలేపిన టి. టి. గొంతువిని గడచినదంతా కలయనితలంచి టికెట్‌కొరకు క్రిందభాగంలో కన్పించిన బ్యాగ్‌లో టికెట్ కానరాకపోవడముతో ఆదుర్దాతో అన్నివస్తువులుతీసి 'అరే ఈ ఫైల్

ఎక్కడిదిరా' అని చూస్తూ అనుమానంలో ఆ బ్యాగ్‌పైన ఉన్న అడ్రస్‌నుచూసి గాభరాగా 'సార్ ఇది నా బ్యాగ్ కాదు, సార్ నాబ్యాగ్ మారిపోయింది. అందులోనే టికెట్ ఉందండి' తడబడుతూ అన్నాడు.

'నో నేను నమ్మను. ఈమధ్య ఈలాటి కేసులెన్నో జరుగుతున్నాయి. నాఅనుభవంలో లెక్కలేనన్నిజరిగాయి.

'అలా అనకండి సార్, ఇది నిజం, నమ్మండి, అందులోనే నా ఎం. ఏ. సర్టిఫికెట్సు ఉన్నాయి' అంటు ప్రాధేయపూర్వకంగా చూసాడు వసంత్.

'నేను నమ్మను. ఫైన్ కట్టండి. మీరు చదువుకున్నవారు పాతనాటకాలు ఆడొద్దు, తొందరగా ఇవ్వండి' అంటు అడిగిన టి. టి. ఏ నిచూస్తు, 'సార్ అదేబ్యాగ్‌లో డబ్బుందండీ, దయచేసి నమ్మండి. నావద్ద 5 రూపాయలుమాత్రమే ఉన్నాయి' అంటు అమాయికంగా చూసాడు వసంత్.

అంతవరకు వీరిసంభాషణ ఆంగ్లంలో సాగుతున్న ఒక తెలుగు ప్యాసింజరుకు అర్థంగాక చివరకు వసంత్‌ను జరిగినసంగతి అడిగి తెలిసికొని 'సాబ్ ఇన్‌కా బాత్ సచ్ హై. ఏక్ అద్మీ అబీ అబీ చల్‌గయా ఓలేగాయా ఇన్‌కా బ్యాగ్‌తో ఏహీ కలర్‌హై' అంటు టి. టి. ఐ కి చెప్పగా అతను కొంత ప్రసన్నుడై 'సరే నేను ఏమి సహాయం చేయలేను. మీరు వచ్చేస్టేషన్‌లో దిగిపోండి. ఒకవేళ 'నేను వదిలినా మధ్యలో మీకు అనేకమంది టి. టి. ఐలు ఎదురు ఆవుతారు. ఈమధ్య మంచిచర్య తీసుకుంటుంది మా రైల్వే డిపార్ట్‌మెంట్' అని అనగా వసంత్ ముఖంలో కొంత ప్రశాంతత ఏర్పడి తన కృతజ్ఞతలు తెలుపుకున్నాడు

* * *

'థాంక్స్ ఫర్ యువర్ హెల్ప్.'

'నో మెన్షన్, ఆయామ్ ఆల్సో వేరీ హాపీ టు మీట్ విత్ యు మీరుకూడ ఎంతో సహాయం చేసారు. మీ సహాయం లేకుంటే ఇవ్వాళ్ళ నేను చాల సఫర్ అయ్యేదాన్ని. సరే మళ్ళీ కలుస్తా బై....బై' అంటూ కారులో వెళ్తున్న అపురూప సౌందర్యరాశిని, హఠాత్తుగా ప్రత్యక్షమైన స్నేహితున్ని చూసి శ్రావణ్ విస్మయంతో చూసి 'ఒరేయ్ ఇంత తొందరగా ప్రత్యక్షమైనావేలా: నన్ను రమ్మని నీవు టెలిగ్రామ్ ఇచ్చావు కాని, నేను రాకుండానే ఎలా వచ్చావు! ఇంకా టైము చాల వుంది ట్రెయిన్ రావడానికి. మరి ఇంత తొందర్లో ఎలా రాగలిగినావు?.... ఆ కారులో వెళ్ళిన సుందరీమణి ఎవరు? ఏమి సంగతి?' అంటూ ఒకే ప్రశ్నల పరంపరలు కురిపిస్తున్న స్నేహి

* మోటారులు, * పంపులు, * మోనోబ్లాకులు
వ్యవసాయానికి, పరిశ్రమలకు
అత్యుత్తమమైనది.





తయారించువారు :
సదరన్ ఇంజినీరింగ్ ఇండస్ట్రియల్స్
343, అవనాశి రోడ్డు-కోయంబత్తూరు-641 037.
★
బ్రాంచీలు :
30, తంబుచెట్టి వీధి, మదరాసు-600 001.
88, అరుణాచల ఆచారి వీధి, సేలం-636 001.
దక్షిణ ప్రాంతానికి విక్రయ ఏజెంట్లు :
గార్డన్ ఉడ్‌రాఫె ఏజెన్సీస్ (ప్రై) లిమిటెడ్,
7/21, బీచ్ రోడ్డు, మద్రాసు - 600 001.

తున్ని చూస్తూ 'ఆగరా బాబూ! ఇంకా యింట్లోకైనా వెళ్ళ లేదు; భోజనమైనా చేయలేదు. నీ వెధవగోల పోనిచ్చావు కాదు, తరువాత చెబుతాను. కానీ సుందర స్నానానికి తగిన ఏర్పాటు చూడు!'' అంటూ ప్రయాణ బడలికతో సోఫాలో కూలబడ్డాడు వసంత్.

'సరే గాని అమ్మ, మా యింట్లో వారందరు బాగా వున్నారా? ఏం వున్నాయి అక్కడ విశేషాలు సుందర చెప్పు.'

'ఒరేయ్ ఇప్పుడే వచ్చిన అతిధిని ఇలాగేనారా మర్యాద చేసేది? మొదట స్నానము చేయనిస్తావా లేదా? నీవు భోజనము తయారు చెయ్ ఆకలి అవుతుంది.' అంటూ టవల్ భుజంపై వేసుకొని బాత్‌రూమును వెతుకుతూ వెళ్తున్నాడు వసంత్.

* * *

'ఒరేయ్ బాబూ! ఎంత సేపురా నీ జలకాలాట తొందరగా రారా,' విసుగ్గా చూసి చూసి పిలిచాడు శ్రావణ్.

'వస్తున్నారా బాబూ! జస్ట్ టు మినిట్స్.'

'అబ్బబ్బ యింకా రాడేంటి?' అని అనుకుంటూ లోలోన కొంత విసుగుతో వుండగా మళ్ళీ పిలువబోయిన వాడు తల తుడుస్తూ వస్తున్న వసంత్‌ను చూసి 'అమ్మయ్య ఇప్పటికి అయిపోయింది!' అని అనుకుంటూ ప్లేట్లు సర్దాడు శ్రావణ్.

వసంత్ వచ్చి గబగబా తిని ప్రేవ్‌మంటూ వెళ్ళి కుర్చీలో కూర్చుండి పేపరు చూస్తుండగా శ్రావణ్ వక్కపొడితో వచ్చి 'ఒరేయ్ బాబూ, నీ పేపరు పఠనం ఆపరా? అవును ఆ అమ్మాయి, అప్సరస ఎవరురా? ఆమె నీకు ఎలా పరిచయం? అసలు నీవు ట్రెయిన్ టైమ్‌కన్న ముందు ఎలా రాగలిగినావు?' అంటూ ఉత్సుకతతో చూస్తూ అడుగుతున్న శ్రావణ్‌ను చూస్తూ 'చెప్తాను ఆగరా శ్రావణ్ నీకు తెలుసు గదరా నేను ఎం. ఏ. సెకండ్ క్లాస్‌లో పాస్ అయ్యానని.'

'అబ్బ తెలుసులేరా నీ చదువు గురించి కాదురా నేను అడిగేది. సినిమాలోకూడ ఈ మధ్య సస్పెన్సుతో చంపేస్తున్నారు. తొందరగా సుందుగా ఆ అమ్మాయి గురించి ఏడువ్!' అంటూ విసుక్కున్నాడు శ్రావణ్.

'ఆ పాయింట్‌కే వస్తున్నారా, నే చెప్పేది విను. మొదట ఎం. ఏ. పట్టా పుచ్చుకొని ఉద్యోగానికి తిరుగని చోటంటూ, ఎక్కని గడపంటూ లేదు. మీలాగే నేనుకూడ ఏదో టెక్నికల్ కోర్సు చదువనందుకు ఎంతో బాధపడ్డాను. ఎన్నో మార్లు ఆత్మహత్య చేసుకుందాము అని అనుకున్నాను. కాని ...కాని, నేను చనిపోతే అమ్మకు దిక్కె



# BHARATH TEXTILES

**MANUFACTURERS OF:**

**ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS,**

**63, Palani Andavar Koil Street, P. B. No. 19.**

**B H A V A N I - 638 301.**

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్ షీట్లు చాలా ప్రసిద్ధమైనది.

వాడిన ప్రతివారూ పదే పదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)


వరు? ...నాపైనే అన్ని ఆశలు పెట్టుకొని, ఉన్న ఆస్తి నంతా అమ్మి, ఎంతో శ్రమించి నన్ను ప్రయోజకున్ని చేసినానని తృప్తిపడి, బంగారు కలలు నాపైన ఎపుడూ కంటున్న తల్లి ఎలా అని మదనపడి మళ్ళీ ఆ ప్రయత్నాలను మానుకున్నా. నేను ఎటన్నా దూరం వెళ్ళి పని చేద్దాం అని అంటే అమ్మ ఒప్పుకోదు. నేను చదివిన చదువుకు చిన్న ఉద్యోగం ఎవరూ యివ్వలేక పోయారు. అమ్మకూడ ఒకవేళ నేను చిన్నచిన్న వుద్యోగాలు చేస్తా అంటె ఒప్పుకోదు. తినడానికి కష్టం అయింది. మామయ్యను సాయం చేయమని ప్రాధేయపడితే, 'నిన్ను ఆదుకొమ్మని నా డైరీ చెబుట లేదు. అయినా మీ తండ్రి ఎంతో స్వాభిమాని. మరి నీవు అలా నన్ను అడగడం మీ నాన్న ఆత్మకు సంతోషం ఉండదు. నేనైనా అతని ఆత్మతృప్తికి పాటుపడాలి. అందుకు నా డైరీ చెప్పేదేవిటంటే, ఒక మనిషి తనకు తానుగా పైకి రావాలి. కాని ఇలా పరులను చేయి చాచి అడుగరాదు. నాకు బోలెడన్ని పనులున్నాయి. వెళ్ళొస్తా! ...' అని అంటూ యుక్తిగా తప్పుకున్నాడు. చివరకు బాగా ఆలోచించి అమ్మను అనేక విధాలుగా ఓదార్చి, ఒప్పించి అమ్మ బాధ్యత నర్సింహంకు అప్పగించి నీవద్దకు బయలుదేరాను. నేను వస్తుంటే రాగిని చాల దుఃఖపడింది. కాని ఏమి చేయగలదు? మామయ్య ఆజ్ఞలకు బద్ధురాలు, నేను నీకు టెలిగ్రామ్ యిచ్చి బయలుదేరాను. కాని నాకు ట్రెయిన్‌లో నిద్దరొచ్చింది. ఆ నిద్దర్లో కలలు.... టి. టి. ఐ. లేపి టికెట్ అడిగితే టికెట్ కొరకు బ్యాగ్‌ను చూస్తూ, నా బ్యాగ్‌కు బదులుగా వేరే అదే కలరు బ్యాగున్నది. దానిలోనే టికెట్, డబ్బు పోయాయి. ఎన్నో విధాల టి. టి. ఐ. ని ప్రాధేయపడితే, చివరకు నన్ను పూనా స్టేషన్‌కు ముందు ఎదో స్టేషన్‌లో దించేసాడు. ఏం చేయాలో తోచకుండా రోడ్డును పట్టుకొని నడుస్తుంటే దారిలో కారు, ఒకమ్మాయి కన్పించింది ...బహుశ కారు చెడిపోయిందో ఏమో అని వెళ్ళి చూశాను. నీకు తెలుసు కదా నర్సింహంవల్ల మెకానిజం కొంతవరకు తెలుసు అని. అదే ఈనాడు సహాయ పడింది. నేను వెళ్ళి కారును బాగు చేశాను. ఆమెను లిఫ్ట్ అడిగి నా పరిస్థితి వివరించాను. నీ అడ్రస్ నా జేబులో వుండటంవలన ఆమెకు ఆ అడ్రస్ తెలిపాను. అపుడు ఆమె సరే అని తీసుకొచ్చి ఇక్కడ దించింది. ప్రసంగ సందర్భంలో ఆమె పేరు పల్లవి అని ...ఆమె చిన్న ఎదో కంపెనీకి ప్రొప్రైటయిర్ అని తెలిపింది. ఇంకో ముఖ్యమైన విషయమేమంటే ఆమెది మన ప్రాంతమేనట ...'

'అబ్బా ఎంత అదృష్టమురా నీది....నీకు మొట్ట మొదటనే అమ్మాయిలతో, అందులో అందులో బ్యూటీ క్వీన్ లాకీయర్ కూతురుతో....అబ్బా నీవు సినిమా హీరో....' అంటూ సినిమా సంగతి తీయబోగా ఆపి 'ఆపరా బాబూ నీ సోద. ఇదిగో ఈ బ్యాగ్ చూడు ఈ అడ్రస్ అంటూ శ్రావణ్‌కు వసంత్ ఇవ్వగా శ్రావణ్ చూసి 'ఓస్ ఇదేనా, నాకు తెలుసులే! ఇది మనకు కొంత దగ్గరనేలే....ప్రయాణ బడలికతో అలసినావు నిద్దర పో! నేను అలా వెళ్ళి కూరగాయలు తీసుకొస్తాను. విష్ యు హాపీ డ్రీమ్స్!....'

అంటూ ఒక కూరగాయల బుట్ట పట్టుకొని బయలుదేరాడు శ్రావణ్.

* * *

'అమ్మయ్య ... వసంత్! అదేరా ఆఫీసు. నీవు వెళ్ళి రారా! నాకు కొంత పని వుంది.' అని శ్రావణ్ అంటూ వాచ్ టైమ్ చూసుకొని 'అరె పది ఇరువది ఐదు నిమిషాలు. ఓ మైగాడ్ - ఒరేయ్ మా ఆఫీసర్ పదకొండు గంటలకు వెళ్ళిపోతాడు. నేను తొందరగా వెళ్ళి కలవాలి. అతను మళ్ళీ ఇంకా నెలరోజుల వరకు కలవరు. వెళ్తున్నా విష్ యు బెస్ట్ ఆఫ్ లక్. మళ్ళీ పదకొండున్నరకు ఈ ప్రాంతంలోనే యుండు.' అంటూ త్వరత్వరగా అడుగులు వేస్తూ కదిలాడు శ్రావణ్.

వసంత్ చేసేదిలేక 'సరే!' అని మెల్లిగా మరోమారు అడ్రస్ చూసుకొని లోనికి వెళ్ళిపోయాడు.

'యు ఫూల్, ఫస్ట్ యు గెట్ అవుట్ ఫ్రమ్ హియర్!' అన్న గద్దింపులాంటి శబ్దం విని కొంత తడబడి మెల్లిగా డోరు చెంతకు వెళ్ళి 'మె ఐ కమ్ ఇన్ సర్!' అంటూ నిలబడ్డాడు వసంత్.

'ఎస్ కమిన్!' అన్న పిలుపుతో, లోనికి వినమ్రతతో వెళ్ళి ఫైల్స్ యిచ్చి ఆంగ్లంలో 'సర్! ఇది అనుకోకుండా రైలు ప్రయాణంలో బ్యాగ్ మారిందండీ!' అని అన్నాడు వసంత్,

ఆ ఫైల్స్ పరీక్ష చేసి సంతోషంతో 'ప్లీజ్ బి సీటెడ్' అంటూ కుర్చీ చూపించి 'ఏ బాయ్ ...దో చాయ్ లావ్!' అంటూ కేక వేసి ఆ ఫైల్స్ అతని ప్రక్కనవున్న వ్యక్తికి యిచ్చి అతను తీసుకొని వెళ్ళిపోయాడు.

'ఓ. కె. మై యంగ్ బోయ్! నీవు తెలుగువారు అనుకుంటా ఓ ఆ యామ్ సారీ, నీవు అని అన్నాను.' అతను తెలుగులో మాట్లాడ్డం చూసి ఆశ్చర్యంతో 'నెవర్ మైండ్ సార్! అయినా మీరు తెలుగు....'

'యస్, మేము తెలుగు వారమే!'

'మరి నేను తెలుగువాణ్ణని మీకు ఏలా తెలుసండీ?'

'వెరి సింపుల్ - మీబ్యాగ్ మా వద్ద వుందికదా! వాటిని పరిశీలిస్తే మీ సెర్టిఫికెట్స్ ద్వారా తెలుసుకున్నాను. వెల్ మీరు ఎం. ఏ. చదివారు. మీ పేరు....' జ్ఞాపకం రాక ఆగాడు.

'వసంతండీ!' అంటూ వసంత్ పూర్తి చేశాడు.

'ఓ. కే. ఇదుగో టీ తీసుకోండి.' అంటూ అందివ్వగా—

'థాంక్స్!' అంటూ వసంత్ అందుకున్నాడు.

'వెల్ మిష్టర్ వసంత్! మీ బ్యాగ్ ప్రస్తుతం ఇక్కడ లేదు. ప్లీజ్ మీరు ఏమి అనుకోక రేపొక మారు ఈ అడ్రస్‌కు రండి. రేపు సెలవు. ఇంట్లోనే వుంటాను!' అంటూ తన విజిటింగ్ కార్డు ఇచ్చాడు.

'నోనో సర్! ఏమి అనుకోనండి. అయినా మీరు పెద్దలు. మీ పరిచయానికి నేనెంతో ఆనందపడుతున్నాను. ఓ. కె. సర్! నేను రేపు వస్తాను.' అంటూ లేచాడు వసంత్.

'వెళ్ళి రండి.' అంటూ కరచాలనం చేసినాడు.

ఫ్యాన్ గాలికి రెపరెప లాడి, కాగితం మాదిరి దడదడ లాడుతూ ఆనందంలోవున్న హృదయంతో అడుగులు వేస్తూ బయటికి నడిచాడు వసంత్.



రజోగుణములుగల రవిముంచు తపోగుణములు విలువ లేక సంగ్రామను మందుగూడిన రాణిమాదిరి దేశత్యాగములు చేయగా, సమరంబున విజయుడైన రాజు తన నూతన రాజ్య ప్రజలలో తనపై విశ్వాసాన్ని, అభిమానాన్ని పెజ పొందించుటకు ప్రయత్నించి, చివరకు తన కీర్తి ప్రతిష్ఠలను దేశదేశాంతరముల వ్యాపింపచేసినట్టు ఆ ప్రభాకరుడు మెల్ల మెల్లగా తన కిరణాలను ప్రసరింపచేయుచుండెను. విరహిని అయిన చెలి, చెలికాని రాకతో, అతని సాన్నిధ్యంలో తన జీవితంలో శతకోటి శరత్‌చంద్రికలు విరిసినట్లు తన్మయంజెందిన చెలివలె భూదేవి వింతకాంతులతో మెరయుచుండెను. ఆ మెరపునుగని విజయోత్సాహంతో ప్రభాకరుడు తన కిరణాలను గట్టు, మెట్టు, పల్లము, సందు గొందు అను భేదములేకుండ వెదజల్లుచుండెను.

చెలి కోమల కరస్పర్శలో నునువెచ్చనిదనం తన చిక్కని చెక్కిలిపై సోక, పులకరించినటుల రవి కిరణాల తాకిడిచే పురకరించి, కనులుతెరిచి చూసి, వసంత్ గాబరగా 'ఒరేయ్ శ్రావణ్ లేవరా. మొద్దు సినిమా చూసి పడుకోరా అంటే విద్రపోక అ సినిమానుగూర్చి ఓ పెద్ద లెక్చర్ ఇస్తివి. చూసిన సినిమా మూడుగంటలు నీ లెక్చర్ ఐదు గంటలు. లేరా సూర్యోదయం ఆయింది' అంటు ఎంత తట్టిన లేవకపోగా కొన్ని నీళ్ళుతెచ్చి మొఖంపై చల్లగా—

'అబ్బబ్బా ఏమిటి ఉదయాన్నే సీగోల, యమగోల చేస్తున్నావురా' అని అంటు ఒళ్లు విరుచుకోని కూర్చుండి మళ్లీ ముసుగు తన్నుకొని పడుకున్నాడు.

'మానాన్న, లేబాబు లే, ఆరేయ్ లేరా వెధవ.'

'నేను లేవనురా' ఇంకింత ముడుచుకొని అన్నాడు శ్రావణ్.

'ఎందుకురా' గోముగా అడిగాడు వసంత్.

'నన్ను ఇంత ప్రొద్దుచే 'వెధవ' అని అంటావురా.'

'అసలు నీకు వెధవ అర్థం తెలుసునా.'

'తెలుసు.'

'ఏంటిరా.'

'ఊ. వెధవ అంటే వెధవనే' నీళ్ళు నలుముతూ అన్న శ్రావణ్ మాటలకు వసంత్ నవ్వుతు—

'ఒరెయ్ వెధవ అంటే,'

'అ అంటే ఏంటిదో' ఆసక్తిగా అడిగాడు శ్రావణ్.

'మరి తొందరగా లేస్తావా.'

'ఆ లేస్తానురా అమ్మతోడు' వసంత్‌పైన చెయినుంచి అన్నాడు శ్రావణ్'

'ఓరేయ్ శ్రావణ్, వెధవ అంటే. వెయ్యేళ్లు రసవంతుడివై వర్ధిల్లు నాయనా అని అన్నట్లు.'

'అయితే ఇది ఆశీర్వాదవచనమే నన్నట్లు.'

'అవును.'

'అయితే ఓరి వెధవ వసంత్ లేస్తున్నారా.'

'అబ్బే; అలా నీకే స్పెషల్‌రా. అది ఇంకొకరికి వాడొద్దు. వారికి అర్థంకాక ముందర చెప్పుతుకొని తంతారు జాగ్రత్త.'

'అయితే నీకు తెలుసుకదరా: నీవు తెలుసుకున్నావు కావున నిన్ను అన్నా ఫర్వాలేదు.'

'ఒరేయ్ గురువుకే పాఠం చెబుతున్నావురా. సరే కాని లేచి స్నానం చేయి, దశరథరావుగారిని కలవాలి, త్వరగా లే' అంటు లేపాడు వసంత్, 'సరే' అని అంటు శ్రావణ్ స్నానాలగదికి కదిలాడు.




'అబ్బా, ఏమి అందం, ఏమి చందం. ఆహా ఈ భామామణి అధరమధురామృతములను గ్రోలని ఈ జీవితం జీవంలేని జీవంగాదా. ఓహో, ఆచెలి చెక్కిలపై చిటిక వేయని ఈ బ్రతుకులో చీకటిగాధ. అమ్మో, ఆ లలితాంగిని నా బాహువులలో బంధించని ఈ బ్రతుకు భారమైపోదా. అయ్యో, ఆ చెలి పలుకులు వినని ఈ మేని మాసిపోని ఆ కోమలి కౌగిలిలో ఒదగని నాకు కన్నీరేకాదా' అంటు నడుస్తున్న శ్రావణ్‌ను నోరుమూసి 'ఓరెయ్ అలా పరస్త్రీని పలుమాట లాడితే పురుగులై పుడుతావు, ఆ సూర్యముఖిని సూటిపోటిమాటలంటే తనపాదంయొక్క చెప్పుతీసి చెంపపైన చెడేల్‌మనిపిస్తుంది. వెదవ్వేశాలువేయక నడు నడు. ఎవరన్నాచూస్తే సిగ్గుపోతుంది. అంటు విసుక్కున్నాడు వసంత్.

కోపమొస్తుందా డియర్. ఆమెకు మనభాష తెలిస్తే కాదరా. బాధపడకు మనకు ఎటువంటి చెప్పులసంస్కారము లభించదురా పదపద.

'సారి' అంటు ఆశ్చర్యపోయాడు శ్రావణ్.

'అయ్యో ఓరేయ్ వసంత్ అటువంటివారి చెప్పులతో దెబ్బలుతింటే ఎంతో....అబ్బో అలా భాషలో వెల్లడి చేయనిది అయినా ప్రేమ! మొదట కొట్లు తిట్లుతోనే మొదలు అవుతుంది.'

'ఆ ఆ అవుతుంది, అవుతుంది. ఆమె తలకాయమీద కొబ్బరికాయ కొడితే ప్రేమఅనేది నీపైన పుట్టుకొస్తుంది. సరే పదరా,' అంటు నడుస్తున్న ఆ మిత్రులకు 'హల్లో శ్రావణ్' అంటు వినిరావడంతో ప్రక్కకు తిరిగారు.

'హల్లో మాదవ్. ఏమిసంగతి, బాగున్నావా! మొత్తం పిల్లలెంతమంది. పెళ్ళి అయిందా? అమ్మా నాన్నా సతీమణి బాగా ఉన్నారా!'

'అగు, ఆగు. ఏకధాటిగా అన్ని ప్రశ్నలేస్తే ఎలా? మొత్తం 19 మంది. 5 గురు ఆడపిల్లలు. 7 గురు మగ పిల్లలు. అత్తమామ బాగానేవున్నారు. సతీమణి సలక్షణంగానే యున్నది. కాని ఒకటే లేదురా' అంటూ లావన అభినయించాడు మాధవ్!

'ఏంటిరా అది' అమాయకంగా అడిగాడు శ్రావణ్.

'కుటుంబనియంత్రణ' అని మాధవ్ అనడంతో అందరూ నవ్వుకున్నారు.

'సరే మాధవ్. ఐదు ప్లస్ ఏడు పన్నెండు గనక మరి మొత్తం పంతొమ్మిది అని అన్నావు' అంటూ ప్రశ్నార్థకంగా అడిగాడు శ్రావణ్.

(సశేషం)

చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము!




నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.
అన్నివిధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును.

వివరములకు :

Phone No. 27468

**Novel Diamond Works**

7-A/2, North Sowrastra St. : : TIRUCHIRAPALLI - 620 008.